రాగం :

తాళం :

రచన : డా॥ చిల్లర భవానీదేవి

సంగీతం :

గానం :

# 108. చూపునీయి సాయీ

ప॥ చూపు నీయి సాయీ - లో

చూపు నీయి సాయీ

ఈ విశాల విశ్వంలో

అణువణువూ నిను చూసే ॥చూపు॥

చ॥1 మనిషిజన్మ దుర్లభమని

మమతలన్ని కల్లలని

జననమరణ చక్రంలో

తిరిగి తిరిగి నిను చూసే ॥చూపు॥

చ॥2 నీ తలపే ధ్యానమనీ

నీ కరుణ అపారమని

మా కన్నుల దీపంగా

మరలమరల నిను చూసే ॥చూపు॥